జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 13-11-2025 | పేజీలు: 10

## ప్రీ ప్రైమరీ పీఎంశ్రీ ఎన్ఈపీ విధానాలను ఉపసంహరించుకోవాలి

**నిర్మల్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో  ఈనెల 11, 12 తేదీల్లో సిఐటియు జిల్లా 2వ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలకు అధ్యక్షత వహించిన వారు రాజమణి, రాధా, గంగామణి  ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి మరియు రాష్ట్ర కోశాధికారి వంగూర్ రాములుపాల్గొన్నారు.

సిఐటియుజిల్లా అధ్యక్షులు గంగామణి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం  మరియు పీఎం శ్రీ పథకాలు ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందన్నారు. ఈ విధానాలు అమలైతే అంగన్వాడీ కేంద్రాలు స్వతంత్రత కోల్పోయి మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఐసిడిఎస్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పోరాటాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విధానాలను తక్షణమే వ్యతిరేకించాలని, అసెంబ్లీలో ఎన్ఈపీ చట్టంపై వ్యతిరేక తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

# మత్స్యకారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం నూరు శాతం కృషి చేసున్నది

**కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**గొల్లవాగు ప్రాజెక్టులో ఉచిత చేప పిల్లలను విడుదల చేసిన  మంత్రి**



5లో

# "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" తో సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన 43 మంది

- సామాజిక బాధ్యత నిధుల నుంచి  ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించిన సింగరేణి
- శుభాకాంక్షలు తెలిపిన  రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి
- ఇంటర్వ్యూలలో కూడా విజేతలుగా నిలవాలని తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని సందేశం










## రన్ కె లో పాల్గొన్న ఫైనాన్స్ కమిషన్ చైర్మన్

ఆదిలాబాద్ పట్టణంలో బుధ వారం ఉదయం మాజీ ఉప ప్ర ధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నేహ్రు యువ కేంద్రం ఆధ్వర్యం లో చేపట్టిన రన్ కె లో తెలం గాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పా ల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ ఎంపీజి.నగేష్ తో పాటు ఎమ్మెల్యే పాయల్ శంక ర్, మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి యువకులు తదితరులు పాల్గొన్నారు.



# వాతావరణ మార్పులతో సీజనల్ డిసీజెస్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్త పడాలి



మంచిర్యాల ,12,నవంబర్ (ప్రజాజ్యోతి): వాతావరణ మార్పులతో సీజనల్ డిసీజెస్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్త పడాలని జాతీయ టీకాల కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారము శ్రీరాంపూర్ ఏరియ అరుణక్కనగర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో భుధవారం జాతీయ టీకాల కార్యక్రమంలో అసంక్రమణ వ్యాధులు పరీక్షలు, జాతీయ కుష్టు వ్యాధి కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత, శ్రీమతి వజ్ర ,ఆరోగ్య కార్యకర్త సునీత, లలిత, సుధా, ఆశా కార్యకర్తలు, సి హెచ్ ఓ లింగారెడ్డి, డిపిఎమ్ఓ రాఘవయ్య, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేడు ఈ ఉపకేంద్రములో ఐదుగురు పిల్లలకు టీకాలు ఇవ్వడం, అసంక్రమణ వ్యాధుల పైన పరీక్షలు చేయడము జరిగింది. ముఖ్యంగా వాతావరణ మార్పులతో సీజనల్ డిసీజెస్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్త పడాలని, కీటక జనిత వ్యాధులు, చిన్న చిన్న చిరు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్త పడాలని సూచించారు. అలాగే ముఖ్యంగా వృద్ధులు, గర్భవతులు చిన్నపిల్లలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలతో వ్యాధులను దూరం చేయవచ్చునని, అసంక్రమణ వ్యాధుల్లో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్షలు చేసి మందులు అందించాలని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. జీవనశైలి మార్పులలో చాలామందికి అసంక్రమణ వ్యాధులు వస్తున్నందున మార్చుకోవాలని అదేవిధంగా మంచి అలవాట్లు చేసుకోవాలన్నారు .

# సింగరేణిలో ఇంజనీరింగ్, సైంటిఫిక్ ఆఫీసర్ అంతర్గత( ఇంటర్నల్) పోస్టుల భర్తీ

**ఉత్తర్వులను జారీ చేసిన సింగరేణి యాజమాన్యం**

మంచిర్యాల ,12,నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణిలో వివిధ ఇంజనీరింగ్, సైంటిఫిక్ ఆఫీసర్ ఖాళీలకు సంబంధించి ఉన్న అంతర్గత( ఇంటర్నల్) పోస్టులను భర్తీ చేయడానికి సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులను జారీ చేసింది. ఖాళీగా ఉన్న అధికారుల పోస్టుల వివరాల ప్రకారం అసిస్టెంట్ ఇంజనీరు ( ఈ యం ) ఈ-2 గ్రేడు ఖాళీలు 23 ఉన్నాయి . అసిస్టెంట్ ఇంజనీర్ సివిల్ ఈ - 2 గ్రేడ్ ఖాళీలు 4, జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఈ ఎం ) ఈ -1 గ్రేట్ ఖాళీలు 33, జూనియర్ ఎగ్జిక్యూటివ్ సివిల్ ఈ -1గ్రేడ్ ఖాళీలు 6, అదేవిధంగా జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ ఈ -1 గ్రేడ్ ఖాళీల పోస్టులు 16 ఉన్నాయి .ఈ ఉద్యోగాలకు సింగరేణిలో పనిచేస్తున్న అర్హత గల అంతర్గత అభ్యర్థుల నుంచి సింగరేణి యాజమాన్యం దరఖాస్తులను కోరింది. దరఖాస్తులను సింగరేణి వెబ్సైట్లో ఈనెల 10 నుంచి ఈనెల 24 వ తేదీ ఐదు గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నది . హార్డ్ కాపీ దరఖాస్తుల ను ఈనెల 26 సాయంత్రం 5 లోగా యూనిట్ లెవెల్ గా స్వీకరిస్తారు. అనంతరం అన్ని డాక్యుమెంట్లు లతో కూడిన పూర్తి దరఖాస్తులను సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల నుంచి జనరల్ మేనేజర్ (పర్సనల్) ఈఈ అండ్ ఆర్ సి కొత్తగూడెం కు ఈనెల 30 లోగా పంపించాల్సిందిగా ఉత్తరువులో తెలిపారు.అసిస్టెంట్ ఇంజనీరు ఈ -2 గ్రేడ్ పోస్టులకు బిఈ, బిటెక్ లేదా సమానమైన చదువుతో కూడిన మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరు టరెగ్యులర్ ), అలాగే ఏఎంఐఈ ద్వారా ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారు కూడా అర్హులని తెలిపారు. అదేవిధంగా అసిస్టెంట్ ఇంజనీర్ సివిల్ కు బిటెక్ ( సివిల్) ఇంజనీరింగ్ (రెగ్యులర్), అలాగే ఏఎంఐఈ ద్వారా సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారు కూడా అర్హులే. ఇక జూనియర్ ఇంజనీరింగ్ ఈ అండ్ ఎం పోస్టులకు డిప్లమా ద్వారా మెకానికల్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ (రెగ్యులర్ ) చేసి ఉండాలి. ఇక జూనియర్ ఇంజనీరింగ్ సివిల్ పోస్టులకు కూడా డిప్లమా ద్వారా సివిల్ ఇంజనీరింగ్ చేసి ఉండాలి. జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ పోస్టులకు ఎమ్మెస్సీలో కెమిస్ట్రీ సబ్జెక్టుగా చదివి ఉండాలి. అలాగే ఇంటర్నల్ గా మూడు సంవత్సరాల సర్వీస్ తో సి-గ్రేడ్ ఉండాలి అలాగే బీఎస్సీ (కెమిస్ట్రీ ) విద్యార్హత తో సి - గ్రేడ్ లో ఐదు ఐదు సంవత్సరాల సర్వీస్ అనుభవం ఉండాలని సింగరేణి విడుదల వేసిన ఉత్తర్వులు పెర్కొనడం జరిగింది. రాత పరీక్ష 85 మార్కులని, అసెస్మెంట్ రిపోర్టు 15 మార్కులు గా తీసుకోవడం జరుగుతుందని యాజమాన్యం తన ఉత్తర్వులో పేర్కొంది .

# " వందే మాతరం" గేయం దేశ ప్రజల్లో దేశ భక్తిని పెంపొందించడానికి కృషి చేసింది

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**



మంచిర్యాల ,12,నవంబర్ (ప్రజాజ్యోతి ): వందే మాతర గేయం దేశ ప్రజల్లో దేశ భక్తిని పెంపొందించడానికి కృషి చేసిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. వందే మాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఆర్బీవిచ్చి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యా ర్థులతో కలిసి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ,ఇతర బీజేపీ నాయకులు సామూహికంగా వందే మాతరం ఆలాపన చేశారు. అనంతరం "హర్ ఘర్ స్వదేశీ- ఘర్ ఘర్ స్వదేశీ " కార్యక్రమం పై స్వదేశీ ప్రతిజ్ఞ ను కూడా చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, బ్రిటీష్ పాలనలో మన భారత దేశం స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయడానికి దేశ ప్రజలను ఐక్యం చేయడానికి బంకిం చంద్ర ఛటర్జీ ఈ వందే మాతరం గీతంను రచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పురుషోత్తం జాజు, దుర్గం అశోక్, జోగుల శ్రీదేవి, కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, మట్టుపల్లి జయరామ రావు, పల్లి రాకేశ్, అవిడపు రాజా బాబు, కాశెట్టి నాగేశ్వర్ రావు, బుద్దారపు రాజమౌళి, మెరెడికొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, జగ్జీత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు

**అందెశ్రీ కి నివాళులు సమర్పించిన వయోధికులు.**

మంచిర్యాల ,12,నవంబర్ (ప్రజాజ్యోతి): అందెశ్రీ మరణం తెలంగాణ కు తీరని లోటని, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, వయోధికులు అందెశ్రీ కి నివాళులు సమర్పించారు . పోచారం మున్సిపాలిటీ లోని సుప్రభాత్ టౌన్ షిప్ లో ఫుట్ కేసర్ మండలంలో నివసిస్తున్న వయోధికులు, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బుధవారం ప్రజా కవి, రచయిత అందెశ్రీ చిత్ర పటానికి పుష్పాంజలి అర్పించి సంతాపం ప్రకటించి, ఆయన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్,తెలంగాణ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి తోట రంగయ్య లు మాట్లాడారు. అందెశ్రీ గా పేరు గడించిన అందె ఎల్లయ్య సిద్దిపేట జిల్లా రేబర్తి గ్రామంలో 1961 జులై 18న జన్మించారని,చిన్నప్పటి నుంచి చదువులేకున్న తన ప్రతిభతో కొమ్మ చెక్కితే బొమ్మరా, గలగజేల్ల బండి, పల్లె నీకు వందనాలు, “మాయ పోతున్నాడమ్మ మనిషన్నవాడు” అని హృదయాలను కదిలించిందన్నారు. తెలంగాణ మొత్తం ఉర్రుతలుగించిన “జయ జయహే తెలంగాణ” పాటను రచించిన గొప్ప రచయిత అని పొగిడారు. అందెశ్రీ మరణం తెలంగాణ కు తీరని లోటని, అందెశ్రీ పేరు చిరస్థాయిలో ఉండాలంటే ఆయన జన్మించిన సిద్దిపేట జిల్లాను “అందెశ్రీ సిద్దిపేట” జిల్లాగా నామకరణం చేయాలని,ఆయన అంతిమ యాత్ర జరిగిన ఘట్కేసర్ వద్ద వరంగల్ హై వే లో కాంస్య విగ్రహం ప్రతిష్ఠించాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో వి.ఇన్నా రెడ్డి,పి.యాది రెడ్డి,జి.పోచి రెడ్డి, ముత్యాల గౌడ్,జి.వి.రాజి రెడ్డి, కె.బీరయ్య,ఎం.రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంట సాగులో సస్య రక్షణ పద్ధతులు పాటించాలి...

**జిల్లా ఉద్యానవన అధికారి అనిత**

దండేపల్లి,నవంబర్ 12(ప్రజాజ్యోతి): ఉద్యానవన పంటల సాగులో సస్య రక్షణ పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యానవన అధికారి అనిత సూచించారు.బుధవారం ఆమె మండలం లోని దండేపల్లి, లింగాపూర్, మామిడిపల్లి లలో సాగుచేస్తున్న మామిడితోటలను, కూరగాయల తోటలను, ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలలో వచ్చే చీడ పీడ ల నివారణ కు తీసుకోవలసిన మెలకువలు సస్యరక్షణ, తోటల్లో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై రైతులు వివరించారు. వివిధ కూరగాయల్లో చీడపీడల్లో సస్యరక్షణకు ఏ మందులు వాడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన పంటల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సబ్సిడీల వివరాలను రైతులకు వివరించి చెప్పారు. ఆమె వెంట డివిజనల్ ఉద్యానవన అధికారి కందుల సహజ,ఆయిల్ఫామ్ అధికారి మల్లేష్, రైతు కొండు సత్తయ్య, రైతులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,.
- నస్పూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**నస్పూర్ ,12,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి భరోసా కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది తో మాట్లాడి వారి విధులు, పనితీరు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటడిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసు కున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధి గ్రామాలలో జరిగే నేరాల గురించి, సమస్యల గురించి ప్రజల జీవన విధానం గురించి, ఇక్కడ పరిస్థితిల గురించి, ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ,డిసిలు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీ లించారు. విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి గ్రామాలను, కాలనీ లను సందర్శించి ప్రజలతో మమేకమై ప్రజల లో నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు . ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత ఉందని సీపీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రోడ్ సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల సమన్వయంతో బ్లాక్ స్పాట్లకు గుర్తింపు ఆ ప్రాంతాల్లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ నెల 15 వ తేదీన జరిగే లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులు రాజి పడేవిధంగా ఇరువర్గాల వారితో మాట్లాడి రాజీ మార్గం రాజ మార్గమని సూచించాలని తెలిపారు.తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., ఏసీపీ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్.ఐ ఉపేందర్ పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుని మృతుని కుటుంబానికి తోటి కార్మికుల ఆర్థిక సహాయం

**మంచిర్యాల ,12,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్ కే -5 గని 'ఎ' రిలో లో కోల్ కట్టర్‌గా విధులు శెనిగరపు క్రాంతి చనిపోవడం జరిగింది. అయన కుటుంబాన్ని పొంచించే వ్యక్తి ఆకస్మితంగా మరనించి నందున ఆ కుటుంబానికి సహాయం గా ఆర్ కే -5 గని ఉద్యోగులు నిలిచారు ఈ గని ఉద్యోగులు అందరూ కలసి 1 లక్షా 30 వేలను గని వద్ద భుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శెనిగరపు క్రాంతి కుటుంబం సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, రక్షణ అధికారి ఇ. శివ య్య, గుర్తింపు సంఘము ఫిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగ రావు, మైన్స్ కమిటీ సభ్యులు మాడగొని మల్లేష్, నాగుల రాజయ్య, చంద్రమౌళి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, క్లాగే తనతో కలిసి పని చేస్తున్న కోల్ కట్టర్ ఉద్యోగులు మల్లయ్య, జగదీష్, సురేందర్, మిగతా కోల్ కటర్స్, ఇతర డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ మొత్తం డబ్బులను కార్మికుడు శెనిగరపు క్రాంతి పిల్లల పేరు మీదా 18 సంవత్సరాలు ఎల్ఐసి లో ఫిక్స్ చేసినట్లు తెలిపారు.

# డిసెంబర్ 26న సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరీ చిరంజీవి.**



**వాంకిడి,నవంబర్ 12 (ప్రజాజ్యోతి ):** మంగళవారం రోజున సీపీఐ వాంకిడి మండల సమితి ఆధ్వర్యంలో బంబార గ్రామంలో సీపీఐ శత జయంతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మకూరి చిరంజీవి జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ఖమ్మంలో డిసెంబర్ 26న సిపిఐ వందేళ్ల పండుగ సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా ఐదు లక్షల మందితో ఖమ్మం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని,ఈ శతాబ్ది ఉత్సవాలకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని,జరిగే సిపిఐ శతాబ్ది సభ జయప్రదానికై మూడు బస్సు జాతలు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంలో పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ నెల 15 న జోడేఘాట్ నుండి జాత ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శి బోయిరె ప్రకాష్ మాట్లాడుతూ సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాలకు పెద్ద ఎత్తున మండల కేంద్రం నుండి భారీ సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో సమ సమాజ నిర్మాణం కోసం గత వందేళ్లుగా సిపిఐ పోరాడుతూనే ఉందన్నారు.దేశంలో ఒక సిపిఐ కి మాత్రమే వందేళ్ళ చరిత్ర ఉందని అయినా తెలిపారు.రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఆశలు పెట్టుకున్నారని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన కాంగ్రెస్ పార్టీని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు కొదురుపాక మహేష్,వర్కోల్ రాకేష్, దత్తు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు

**ఆసిఫాబాద్ నవంబర్ 12 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ టౌన్: ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సందీప్ నగర్ వార్డ్ నం.11లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిర్యాల విశ్వప్రసాద్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణాల్లో ఎవరూ మధ్యవర్తిత్వం చేయరాదని హెచ్చరించారు. లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బిల్లులు వస్తాయని, పనులను త్వరగా ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు, మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ అసాద్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు రాపర్తి కార్తీక్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాదివేణి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు షేక్ కలీం, అసెంబ్లీ ప్రెసిడెంట్ జమీర్ అహ్మద్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



# చింతలమానేపల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయంలో సమయపాలనపాటించని అధికారులు.

**చింతనమానేపల్లి :నవంబర్ 12,(ప్రజాజ్యోతి ):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం లోని మండలాభివృధి ప్రజాపరిషత్ కార్యాలయం లో అధికారులు, సిబ్బంది ఉదయం సమయం 11గంటలు దాటిన కార్యాలయానికి రాకపోవడం తో ఖాళీ కుర్చీలతో దర్శన మిస్తున్నాయి. సమయపాలన పాటించని అధికారులపై, సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని కార్యాలయానికి వచ్చే ప్రజలు కోరుతున్నారు..





## జిల్లా టాస్ కార్యక్రమంలో ఆరువేల మూడు వందల మందికి వైద్య పరీక్షలు

మంచిర్యాల ,12,నవంబర్ (ప్రజాజ్యోతి ) : మంచిర్యాల జిల్లాలో ఫైలేరియా నియంత్రణ కార్యక్రమంలో భాగంగా టాస్ కార్యక్రమంలో ఆరువేల మూడు వందల మందికి వైద్య పరీక్షలను చేశారు. ఈ పరీక్షలన్నీ ఆర్డికిట్లు ద్వారా చేయడం జరిగింది . ఇందులో భాగంగా ఈ ఆర్డికిట్లు అన్నింటిని జోనల్ మలేరియా కార్యాలయానికి సంబంధించిన ఎక్స్టర్నల్ మానిటరింగ్ టీం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరీక్షించటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సబ్ యూనిట్ అధికారి మంచిర్యాల, సంతోష్ మలేరియా టెక్నికల్ సూపర్వైజర్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తో పాటు రవికుమార్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్**

కొమురం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 12 ప్రజా జ్యోతి : రైతు సంక్షేమంలో భాగంగా కొమురం భీమ్ జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం నారాయణపూర్, కొమురవెల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు 40 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి కొనుగోలు కేంద్రంలో గోనె సంచులు, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, ట్యాబ్ లు, టార్పాలిన్ కవర్లు సమకూర్చడం జరిగిందని, రైతుల కొరకు త్రాగునీరు, నీడ, మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## సిపిఐ శతజయంతి వేడుకలను విజయవంతం చేయాలి: కళవేణ శంకర్

ఆసిఫాబాద్, నవంబర్ 12 ప్రజా జ్యోతి: డిసెంబర్ 26న ఖమ్మంలో జరగబోయే భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి వేడుకలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళవేణ శంకర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న స్థాపించబడిన సిపిఐ దేశ స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించిందని, కార్మిక%-%కర్షక వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం సాగించిన పార్టీ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం సహా పున్నప్రవాయిలార్, తెభాగా వంటి ఉద్యమాలతో సామాజిక మార్పుకు పునాది వేసిందని గుర్తుచేశారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ మరింత బలపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నవంబర్ 15న జోడేఘాట్ నుండి ప్రారంభమయ్యే జాతాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని,



ఖమ్మం శతవసంత సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామడుగు లక్ష్మణ్, సీనియర్ నాయకులు బద్రి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి బద్రి సాయికుమార్, ఆత్మకూరి చిరంజీవి, భోగే ఉపేందర్, తాళ్లపెల్లి దివాకర్, బోయిరె ప్రకాష్, కొదురుపాక మహేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న పత్తి రైతుల శాంతియుత ర్యాలీకి జిల్లా రైతులు తరలిరావాలి

వాంకిడి,నవంబర్ 12(ప్రజాజ్యోతి ): కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని శనివారం రోజా తేదీ 15 శాంతియుత ర్యాలీ పిలుపు రైతన్న కష్టం అనేది వర్ణనాతీతం దేశంలో మోసం చేయరాని వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక రైతన్నే మాత్రమే అని సగార్వంగా చెప్పొచ్చు.. నష్టాలు వస్తే బరిస్తాడు అప్పులు తెచ్చి పిల్లపాపాలను కంటికి రెప్పలా కాపాడు తాడు నిత్యం ఆవులతో, ఎద్దులతో పొలాల్లో ఉంటాడు..ప్రపంచాన్ని ప్రేమిస్తూ కుటుంబ సభ్యులను ప్రేమగా చూసుకుంటాడు. తాను పండించిన పంటకు సైతం గిట్టుబాటు ధర ఆశించిన అంతగా రాక అమ్మేస్తాడు.. నాకెందుకు గిట్టుబాటు ధర రాదని చిన్నెత్తి మాట కూడా అనకుండా అన్నం పెట్టే రైతన్నలు కృంగిపోతున్నారు. చేసిన కష్టానికి తగిన ఫలితం రాక నానా అవస్థలు పడుతున్నారు. తమలో తాము అలసిపోయి ఓడిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఇంకెన్నాళ్లీ రైతుల కష్టానికి ఆంక్షలు విధిస్తారని ప్రశ్నిస్తున్నారు. వారి కష్టాన్ని నీటిపాలు చేస్తాయి. ఈనెల శనివారం 15న పత్తి రైతుల శాంతియుత ర్యాలీకి జిల్లా వ్యాప్తంగా రైతులు తరలి రావాలని రైతుల హక్కుల పోరాట సమితి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ కన్వీనర్ గా బొట్టుపల్లి జయరాం పిలుపునిచ్చారు.కిసాన్ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి 7 క్వింటాల నిబంధనను తీసివేయాలని కోరారు. కొనుగోలులో దళారీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని తెలిపారు. తదితర అంశాలపై జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా బయలుదేరి కలెక్టర్కి వినతి ఇస్తామన్నారు.సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. పత్తి పంటను రైతుల కష్టాలను దోచుకునే



వ్యవస్థను అరికట్టేందుకే ఈ ఈ కార్యక్రమం అన్నారు. తేమ శాతం,తదితర నిబంధనలు ఎందుకని ఇవన్నీ రైతులకు వెన్నుపోటు కాకా మరేమన్నారు. కార్యక్రమాలు...పత్తి రైతుల శాంతి యుత ర్యాలీ కలెక్టరేట్ ముందు ధర్నా కలెక్టర్ కు వినతిపత్రం జిల్లాలోని ప్రతి మండల తహశీల్దార్ లకు వినతిపత్రం జిల్లాలోని రహదారి దిగ్బంధం రాస్తారోకో కలెక్టరేట్ ముట్టడి జిల్లా బంధు జిల్లాలోని సిసిఐ మిల్లులు బంద్ చేయాలి ఎజెండా అంశాలు... కాపాస్ కిసాన్ యాప్‌ను పూర్తిగా తొలగించాలి ఎకరానికి 7 క్వింటాల నిబంధనను తీసి ప్రతి బొండను తీసుకోవాలి తేమ శాతం 12 నుంచి 20% వరకు పెంచాలి కొనుగోలులో దళారి వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలి పంట నష్ట పరిహారం ఎకరకు 10వేలు చెల్లించాలి గ్రేడర్లను ఆంధ్రవాళ్ళను కాకుండా తెలంగాణ లోకల్ వాళ్ళను కేటాయించాలని పేర్కొన్నారు.ఆసిఫాబాద్ జిల్లాలో పత్తి రైతుల సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. పత్తి కొనుగోలు చేయాల్సిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనేక రూల్స్ పెడుతూ రైతుల్ని ఇబ్బంది పెడుతోందని పత్తి రైతులు తలలు పట్టుకుంటున్నారు.

## నేను గాంధీనే ..... స్వాతంత్ర ఉద్యమం కోసం పోరాడినప్పుడు నా చేతులు బాగానే ఉన్నాయి కానీ నా స్మారకార్థం పెట్టిన విగ్రహానికి మాత్రం చేతులు లేకుండా చేశారు...

తాండూర్ నవంబర్ 12 (ప్రజాజ్యోతి): వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణలో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు నేడు ఆ విగ్రహం శిథిలావస్థకు చేరడంతో పాటు రెండు చేతులు ఊడిపోయిన ఎవరూ పట్టించుకోవడం లేదు .గతంలో గాంధీ జయంతి తోపాటు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తదితర కార్యక్రమాలలో గుర్తు చేసుకుంటూ వేడుకలు జరిపేవారు కానీ నేడు మాత్రం ఈ గాంధీజీ విగ్రహం వైపు ఎవరూ చూడడం లేదు గతంలో మనం చదువుకునే సమయంలో స్వతంత్ర వేడుకలలో గాంధీ తాత గురించి ఉపన్యాసాలు మరియు ఎన్నో కార్యక్రమాలు జరుపుకునే వారు కానీ ఇప్పుడు అసలు ఎవరు చూడడం లేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని చొరవ తీసుకొని





గాంధీజీ విగ్రహాన్ని మరమ్మతు చేయిస్తే బాగుంటుందని స్థానికులు గుర్తు చేస్తున్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం నూరు శాతం కృషి చేసున్నది

**మంచిర్యాల ,12,నవంబర్ (ప్రజాజ్యోతి) :** మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తుందని కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు . మంచిర్యాల జిల్లా భీమారం మండలంలోని గొల్లవాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత చేప పిల్లలను మంత్రి వివేక్ వెంకటస్వామి విడుదల చేశారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు . ప్రోటీన్ కావాలంటే చేపలు తినాలని అందులో న్యూట్రిషన్ ఉంటుందన్నారు .గొల్లవాగు ప్రాజెక్టును మా నాన్న కాక వెంకటస్వామి కట్టించారన్నారు జూబ్లీహిల్స్ ఎన్నకల్లో మాత్యకారులు కాంగ్రెక్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని చెప్పుకొచ్చారు .చెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తా అని, మీ అందరికోసం భీమారంలో సొసైటీ కోసం భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా మత్స్యకారులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు .ఫిష్ మార్కెట్ కావాలని, విద్యుత్ లైన్స్ కావాలని, చెరువు పూడిక తీత చెరువులో చెట్లను తొలగించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఈ



సందర్భంగా హామీ ఇచ్చారు.

**కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి ....**

మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం కోటపల్లి మండలంలోని దేవులవాడ గ్రామంలో నూతన పల్లె దవాఖానా ప్రారంభించిన అనంతరం కళ్యాణ లక్ష్మీ చెక్కులను తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మరియు మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , ఎంపిడిఓ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కోటపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బోయిని నగేష్ దొర ,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## “ రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం” తో సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన 43 మంది


**మంచిర్యాల ,12,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ ప్రాంతం నుంచి ఎక్కువ మంది సివిల్స్ పరీక్షలలో పాసై రాష్ట్రానికి పేరు తేవాలని, తద్వారా తర్వాతి కాలంలో రాష్ట్ర అభివృద్ధికి అండగా నిలవాలని భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం రెండో ఏడాది మంచి ఫలితాలను సాధించింది. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ప్రోత్సాహకాన్ని అందుకున్న మొత్తం 202 మందిలో, 43 మంది మెయిన్స్ పాసై ఫైనల్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. ఈ పథకంలో భాగంగా ప్రిలిమ్స్ లో పాసైన 202 మంది సివిల్స్ అభ్యర్థులకు మెయిన్స్ లో పాల్గొనడానికి ప్రోత్సాహకంగా సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ నిధుల నుంచి ఒక్కొక్కరికి లక్ష చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. ఈ ప్రోత్సాహకంతో సివిల్ అభ్యర్థులు ఆర్థికపరమైన అంశాల గురించి ఆలోచించకుండా మెయిన్స్ పరీక్ష పైనే ధ్యాస ఉంచి, రాసినందువల్ల 43 మంది మెయిన్స్ పాసై ఫైనల్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. దీనిపై సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటన చేశారు. తెలంగాణ ప్రాంతం నుంచి ఎక్కువ మంది అభ్యర్థులు సివిల్స్ లో విజేతలుగా నిలవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహకారం అందించిందన్నారు . ఒకేసారిగా 43 మంది ఫైనల్ ఇంటర్వ్యూకి ఎంపిక కావడం ఎంతో సంతోషకరంగా ఉందని, దీనిలో కూడా వారంతా విజయం సాధించి, అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నట్లు సిఎండి తెలిపారు. అంతకు ముందు సంవత్సరం తాము 140 మంది ప్రిలిమ్స్ పాస్ అయిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున ప్రోత్సాహకాన్ని అందించామని, అయితే వారిలో 20 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, వారికి మరో లక్ష చొప్పున ప్రోత్సహకం అందజేయగా వారిలో ఏడుగురు విజేతలుగా నిలిచారన్నారు. ఈసారి ఎంపికైన 43 మందిలో



రంగారెడ్డి జిల్లా నుంచి 12 మంది, వరంగల్ 4, మేడ్చల్ మల్కాజిగిరి 4, హైదరాబాద్ 3, నల్గొండ 3, మెదక్ 2, జగిత్యాల 2, అదిలాబాద్ 2 ఇతర జిల్లాల నుంచి ఒక్కొక్కరుగా ఎంపికయ్యారు.

**రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ల శుభాకాంక్షలు**

తెలంగాణ రాష్ట్రం నుండి ఎక్కువ సంఖ్యలో సివిల్స్ కు ఎంపిక అవ్వాలన్న ఉద్దేశంతో తాము చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం విజయవంతమైందని భావిస్తున్నామని, పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన 43 మంది విద్యార్థుల కు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించిందిని. దీని వల్ల వారంతా కేవలం చదువుపైనే ధ్యాస ఉంచి మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఫైనల్స్‌లో కూడా విజేతలై రాష్ట్రానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు లు తమ సందేశాలలో పేర్కొన్నారు. త్వరలో ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మరో లక్ష ప్రోత్సహకం అందిస్తామన్నారు. మాక్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేస్తామన్నారు.




## నేటి బిసి జేఏసి ఆధ్వర్యంలో జరిగే ధర్మదీక్షను జయప్రదం చేద్దాం

**ఒడ్డేపల్లి మనోహర్, జిల్లా బిసి జేఏసి కో-ఆర్డినేటర్**

**మంచిర్యాల ,12,నవంబర్ (ప్రజాజ్యోతి) :** బిసి జేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా బిసి జేఏసి ఆధ్వర్యంలో నేడు (13న) జరిగే ధర్మదీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా బిసి జేఏసి కో-ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్ కోరారు .పట్టణం లోని ఐబీ చౌరస్తా లో ఉదయం 10 గంటలకు ప్రతి బిసి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని, స్థానిక ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగాలలోను 42 శాతం రిజర్వేషన్ ను రాజ్యాంగం సవరించి 9షెడ్యూల్ లో చేర్చి పక్కాగా అమలు చేయాలని బిసి జేఏసి డిమాండ్ చేస్తుందన్నారు . ఈడబ్లుఎస్ రిజర్వేషన్ లు రాత్రికి రాత్రి అమలు చేసి బిసి ల కడుపు కొట్టి ,మన పిల్లల భవిష్యత్తు నాశనం చేసే ఈ ప్రభుత్వాలపై ప్రతి బిసి సింహాలై గర్జించాలని పిలుపునిస్తున్నామన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**ఆసిఫాబాద్ నవంబర్ 12 ప్రజా జ్యోతి:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సూచించారు. తాజాగా మరో సైబర్ నేరగాడిని అరెస్ట్ చేసినట్లు ఆయన బుధవారం మీడియాకు తెలిపారు. 2025 జూన్ 24న ఓ వ్యక్తికి వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ లింక్ పంపి రూ.1.66 లక్షలు కాజేశారని బాధితుడు ఆసిఫాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు డీఫోర్%-%సి బృందం ద్వారా లావాదేవీలను గుర్తించి గుజరాత్‌కు చెందిన పంకజ్ లాలజీభాయ్, శైలేష్ సల్లు భాయ్‌లను ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తాజాగా ఈ కేసులో మరో నిందితుడు గుజరాత్ రాష్ట్రానికి చెందిన మిథుల్ భాయ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

## మెడికల్ కాలేజీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలి: ఏఐటీయూసీ

**ఆసిఫాబాద్, నవంబర్ 12 ప్రజా జ్యోతి:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మెడికల్ కాలేజీలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి పెండింగులో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ కోరారు. బుధవారం ఆయన కాలేజీ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. వేతనాలు చెల్లించకపోవడం, ఈపీఎఫ్ మరియు ఈఎస్ఐ సౌకర్యాలు అందకపోవడం వల్ల సిబ్బంది ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారు. ఏఐటీయూసీ డిమాండ్ ప్రకారం కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలి, గుర్తింపు కార్డులు, అపాయింట్మెంట్ లెటర్స్ అందించాలి, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలి.

# కస్తూర్బా గాంధీ నూతన కళాశాలను ప్రారంభించిన మంత్రి



**జైపూర్: నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేసి సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు,జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించిన జూనియర్ కళాశాల గదులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేసి సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని, ఉన్నత స్థాయిలో రాణించాలని తెలిపారు. విద్య ఎంతో శక్తివంతమైనదని, క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తు బంగారు మయమవుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువుకోవడమే కాకుండా తమ తల్లిదండ్రులకు సహాయంగా నిలవాలని, విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని తెలిపారు. సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని, తద్వారా ఆత్మవిశ్వాసం కలుగుతుందని, క్రమశిక్షణతో మంచి నైపుణ్యం పొందాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం 51 వేల మంది ఉపాధ్యాయులను నియమించినది తెలిపారు. పాఠశాలలలో అవసరమైన ఫర్నిచర్, ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తుందని తెలిపారు. 2.5 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో అదనపు గదులు నిర్మించడం జరిగిందని, రామకృష్ణాపూర్ లోని గురుకుల పాఠశాలలో 30 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు 15 రోజులలో ప్రతిపాదనలు అందించాలని, విద్యార్థులకు చదువుకునేందుకు మంచి వాతావరణం కల్పించాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యలో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని తెలిపారు.

# మంచిర్యాల జిల్లాలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం -2025 వారోత్సవాలు ప్రారంభం



**మంచిర్యాల ,11,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు తెలంగాణా అన్ని జిల్లాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 వారోత్సవాలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో కూడా బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. వారోత్సవాల మొదటి రోజైనా బుధవారం ఈ వారోత్సవాల ప్రారంభోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ దీని సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించి ప్రారంభించారు. వయవృద్ధులు ప్రపంచ కార్యాచరణను నడిపించే మార్గదర్శకులని, వారి అహంకాంక్షలు, వారి శ్రేయస్సు, వారి హక్కుల కోసం ఈ వారోత్సవాలను ప్రభుత్వం త నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో అధికారులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు .నేటి నుంచి అనగా 12,నవంబర్ 2025 (బుధవారం) నుంచి 19, నవంబర్ 2026 (బుధవారం) వరకు వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకొని సంబందిత అధికారులకు సందేశం పంపించడం జరిగింది. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం - 2025 వృద్ధుల అవగాహన సున్నితత్వ వారం (ఐడిఓపి - వారం రోజుల కార్యకలాపాల వివరాల ప్రకారం వారోత్సవాలు ఈ నెల 12 %-% 19 వ తేది మధ్య జరుగనున్నాయి. నేడు కార్యక్రమం ప్రారంభంల్ పోస్టర్ల విడుదల చేసి ప్రతిజ్ఞ చేశారు . రెండవ రోజు అనగా ఈనెల 13న అనగా నేడు వృద్ధాశ్రమాలలో చదరంగం, క్యారమ్స్, పాటలు, నృత్యం మొదలైన ఆటల పోటీలు, వినోద కార్యక్రమాలను నిర్వహిస్తారు. మూడవ రోజు అయిన ఈనెల 14న వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తారు. నాలుగవ రోజైన ఈనెల 15 న మారథాన్ నిర్వహించి సీనియర్ సిటిజన్స్ హక్కులపై అవగాహన ర్యాలీని నిర్వహిస్తారు. ఐదవ రోజైన ఈ నెల 17న జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలపై ఆరోగ్య మరియు చురుకైన వృద్ధాప్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆరవ రోజైనా ఈనెల 18న గ్రామస్థాయిలో సర్పంచి ఇతర ప్రతినిధులతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు ఇక చివరి రోజు అయిన ఏడవ రోజు ఈనెల 19 న రాష్ట్ర జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవంను ఘనంగా నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిగా పూర్తి చేయాలి ప్రత్యేక అధికారి జీవరత్నం వెల్లడి

**ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రివ్యూ:**

**ఖానాపూర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లను త్వరితగత్న పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు బుధవారం ఖానాపుర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం బావా పూర్ (కె )పాత ఎల్లాపూర్ బీర్ నంది గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తో పాటు పాఠశాలలను సందర్శించడం జరిగిందని అన్నారు అయితే మండల స్థాయి అధికారులు ఎంపీడీవో ఎమ్మార్వో గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి గ్రామంలో జరిగే పనులను సమీక్షించి సంబంధిత పంచాయతీ కార్యదర్శులతో గ్రామ పెద్దలచే నిర్మాణాల పూర్తితో పాటు వాళ్ళకి కలిగే పలు సమస్యల్ని నిర్వర్తించాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు ఇళ్ల నిర్మాణాలకు ఇసుక ఇటిక సిమెంట్ స్టీల్ తదితర వస్తువులు సమకూర్చడంలో ఇబ్బందులు కలిగితే మండల స్థాయి అధికారులకు లబ్ధిదారుల ద్వారా తెలుసుకొని సమాచారం తెలిపాలని కార్యదర్శులతో అన్నారు అలాగే పంచాయతీ గ్రామాల్లో వాడల్లో పారిశుభ్రంతోపాటు పాఠశాలలోని విద్యా విధానాన్ని మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ రత్నాకర్ రావు డిప్యూటీ తాసిల్దార్ మంజుల గృహ నిర్మాణ శాఖ మండలాధికారి ఎంఈఓ సంధ్యారాణి విద్యుత్ శాఖఎ ఇ రాంసింగ్ ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత ఐకెపి ఎపిఎం ఏఈ మిషన్ భగీరథ అధికారులు మనలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు

# శివాజీ నగర్ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు వ్యాక్సిన్ కార్యక్రమం

**ఖానాపూర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ అంగన్వాడి కేంద్రంలో ప్రతినెల రెండవ బుధవారం ప్రోటీన్ లో భాగంగా నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అప్పుడే పుట్టిన పసి పిల్లలతో పాటు 10 సంవత్సరాలలోపు గల బాల బాలికలకు ఎలాంటి రుగ్మతలు లేకుండా ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ తరపున వ్యాక్సిన్ (టీకాల )కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఎన్ఎం పద్మ తెలిపారు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు యాక్షన్ వేస్తామని ప్రతి నెలలో ఆయా అంగన్వాడి సెంటర్లలో జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నారాయణ అంగన్వాడీ టీచర్ విజయ ఆశా వర్కర్ గంగామణి ఆయా పుష్పలత తదితరులు పాల్గొన్నారు



## ఫిట్స్ తో బిడ్డకు జన్మనిచ్చి మృతి చెందిన తల్లి

**కొద్దిసేపటికే శిశువు మృతి**





**కాసిపేట నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండలం లోని సామగూడ కు గ్రామానికి చెందిన కుడిమేత అనురాధ (39) సోనాపూర్ అంగన్వాడీలో ఆయాగా పనిచేస్తుంది. తొమ్మిది ఏళ్ల క్రితం సోనాపూర్ కు చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ లక్ష్మణ్ తో వివాహం జరుగగా. నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. భర్త సీఆర్పీఎఫ్ జవాన్ కావడంతో విధులకు వెళ్లడంతో సామగూడ లోని ఆమె తల్లి ఇంట్లో ఉంటుంది.ఏడు నెలల గర్భవతైన అనురాధ కు బుధవారం తెల్లవారుజామున అనారోగ్య సమస్య తలెత్తడంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యం అందిస్తుండగా ఫిట్స్ రావడంతో పాటు రక్తం తక్కువగా ఉండడంతో పరిస్థితి విషమంగా మారింది వైద్యులు వైద్యం అందించి కడుపులోని మగ శిశువును బయటకు తీశారు. అనంతరం అనురాధ మృతి చెందింది, కొద్ది సేపటికే శిశువు సైతం మృతి చెందడంతో కుటుంబంలో విషాదచాయలు నెలకొన్నాయి భర్త లక్ష్మణ్ ఢిల్లీలో విధులలో ఉండగా మరణ వార్త విని హుటాహుటిన బయలుదేరినట్టు సమాచారం అనురాధ మృతదేహాన్ని భర్త స్వగ్రామం సోనాపూర్ లో అంత్యక్రియలు నిర్వహిస్తారా లేదా సామగూడ లో నిర్వహిస్తారా అనేది తెలియాలి తల్లి బిడ్డ మృతితో మండలంలో విషాద ఛాయలు నెలకొన్నాయి నాలుగు సంవత్సరాల బాలుడి రోదన తో చుట్టూరా కన్నీరు మునిరవుతున్నారు

## ఫాస్ట్ టాక్ చెక్ పోస్ట్ టోల్ టాక్స్ లొ నియోజకవర్గ వాహనాల్ని మినహాయించాలి

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అధికారులకు ఆదేశాలు**

**ఖానాపూర్ నవంబర్ 12 (ప్రజాజ్యోతి):** కొత్తగా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ ప్రాంతంలో గల కొత్తగూడలో ఏర్పాటుచేసిన ఫాస్ట్ ట్రాక్స్ టోల్ ట్యాక్స్ కేంద్రంలో ఖానాపూర్ నియోజకవర్గ వాహనాలకు మినహాయింపు ఇవ్వాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సంబంధిత అధికారులను ఆదేశించారు తనకు తెలియకుండానే తన నియోజకవర్గంలో ఫాస్ట్ ట్రాక్ ఏర్పాటు చేయడం పట్ల తప్పు పట్టారు సంబంధిత అధికారులను ఫోన్లో బుధవారం చెక్ పోస్ట్ చేరుకొని మందలించారు స్థానికుల నెంబర్లు అప్లోడ్ చేయకుండా కొత్తగూడ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఫాస్టాగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిన వెంటనే అక్కడకు చేరుకుని అధికారులతో మాట్లాడి వెంటనే నిబంధనల మేరకు వ్యవహరించి ఖానాపూర్ ప్రజలకు టోల్ మినహాయింపు నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ జన్నారం ఇంద్రవెల్లి ఉట్నూర్ సిరికొండ మండలాలకు ఇవ్వాలనిఅన్నారు నిబంధనలు పాటించకుండా ప్రజాప్రతినిధులకు తెలియకుండా ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టే చర్యలు మరోసారి పునరావృతం కారాదన్నారు అడవిని కాపాడుకోవడం అందరు బాధ్యతని అయితే ఇప్పటికే టైగర్ జోన్ లోకి వర్తిస్తున్న తమా నియోజకవర్గానికి చెప్పా పెట్టకుండా ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ మేరకు సంబంధిత అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతోపాటు రాష్ట్రస్థాయి అటవీశాఖ అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2025 సంబంధిత గోడ ప్రతుల ఆవిష్కరణ

**మంచిర్యాల ,11,నవంబర్ (ప్రజాజ్యోతి):** వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులతో కలిసి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం- 2025 సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో "వయోవృద్ధులు ప్రపంచ కార్యచరణను నడిపించే మార్గదర్శకులు: మన ఆంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" నినాదంతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన వారోత్సవాల ప్రారంభం, 13న ఆటపాటలు, వినోద కార్యక్రమాలు, 14న ఉచిత ఆరోగ్య శిబిరాలు, 15న వయోవృద్ధుల హక్కులపై అవగాహన ర్యాలీ, 17న జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలు, ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం, 18న గ్రామస్థాయిలో సర్పంచ్, ఇతర ప్రతినిధుల అవగాహన కార్యక్రమాలు, 19న రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ




కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు తమ పోషణ, ఇతర ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 14567 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో తలపెట్టిన వారోత్సవాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ దే సెంటర్ అధ్యక్షులు. ఎన్ వెంకటేస్వర్ రావ్, ప్రదాన కార్యదర్శి. ఈ .మహేందర్ రాజు, గౌరవ సలహాదారు రాళ్ళబండి రాజన్న, కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, ప్రభాకర్, రవీంద్రరావు ఆ రాజిరెడ్డి, బిక్రిష్ట ,నారాయణ, హనుమంతరావు పోచయ్య రాజిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రభాకర్ జగ్గారావు ,బాపురావు, భాస్కరరావు,రాజయ్య, మల్లేశం, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, రాజయ్య, లింగమూర్తి ఇతర కార్యవర్గ సభ్యులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్, దుర్గం రాజేశం గౌడ్, ఎల్.ప్రేమ్ రావు,సంబంధిత అధికారులు, వృద్ధులు పాల్గొన్నారు.

# లైఫ్ సర్టిఫికెట్ నవంబర్ నెలలో సమర్పించకపోతే పెన్షన్ కు ఇబ్బందులు తలెత్తుతాయి

- జి.ఎం . మునిగంటి శ్రీనివాస్
- ప్రతి బొగ్గు పెన్షనర్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ను సబ్మిట్ చేయాలి
- సింపిఎఫ్ కార్యాలయ కమీషనర్ హరి ప్రచౌరీ

**మంచిర్యాల ,12,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** లైఫ్ సర్టిఫికెట్ నవంబర్ నెలలో సమర్పించకపోతే పెన్షన్ కు ఇబ్బందులు తలెత్తుతాయని కావున మాజీ సింగరేణి ఉద్యోగులు అనగా పెంశాదారులు అందరూ తప్పనిసరిగా వారి లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గోదావరిఖని సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయ పరిధిలో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం అనగా అవగాహన కార్య క్రమాల్లో భాగంగా సింగరేణి మాజీ కార్మికులు పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్ శిబిరంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, గోదావరిఖని సి.యం.పి.యఫ్ కమిషనర్ హరి పచౌరి, అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికట్ ని ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో సమర్పించాలని, అందులో బాగంగా ఈ లైఫ్ సర్టిఫికెట్ శిబిరం నిర్వహించడం జరుగిందని, మాజీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు . ఈ సందర్భంగా సి.యం.పి.యఫ్ కమిషనర్ హరి పచౌరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమంగ్ మొబైల్ యాప్ ద్వారా ఉద్యోగులు వారు ఎక్కడ ఉన్నా వారి లైవ్ సర్టిఫికెట్ ను సి.యం.పి.యఫ్ వారికి ఆన్లైన్ లో సమర్పించవచ్చని, జనరేట్



చేసుకోవచ్చని, కావున దీనిని ఉద్యోగులందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ప్రాంతీయ కార్యాలయ అధికారి పరిధి గోదావరిఖని అన్ని ప్రాంతాల్లో సింగరేణి మాజీ విశ్రాంత కార్మిక పెన్షనర్లు ఈ ప్రచార సమయంలో సౌకర్యాలను పొందేందుకు వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ డిఎల్ సి ని సమర్పించే అంశం ప్రధాన నినాదంగా ప్రత్యేక ప్రచారాన్ని ఆయా తేదీల్లో నిర్వహిస్తున్నామని, పెన్షనర్లు తమ లైవ్ సర్టిఫికెట్ ను డిజిటల్ గా, సరళంగా ఉచితంగా సమర్పించడానికి వీలు కల్పించడం దీని ఉద్దేశమని, దీని ప్రకారము గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కార్యాలయంలో నవంబర్, 2025 నెలలో ఎవరైతే పదవి విరమణ చేసి పెన్షన్ ప్రతి నెల తీసు కుంటున్నారో అలాంటి వారి సౌలభ్యం కోసం ఈ కార్యాలయం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచారాన్ని 4.0 గ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17,18 తేదీల్లో మందమర్రి ఏరియా లో, 24,25 తేదీల్లో బెల్లంపల్లి ఏరియా -కం గోలేటి ప్రాంతాల్లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి ఏరియాలో 19,20 తేదీల్లో ఏర్పాటు చేశామన్నారు.

# చెరువు ఆక్రమణ గమనించరేల మంత్రివర్యా..

- శిఖంలోని పత్తిమిల్లులో కొనుగోలు ప్రారంభంపై రేగిన దుమారం
- మంత్రి ప్రారంభించడంపై విమర్శల వెల్లువ
- అక్రమార్కులకు కవచంలా మంత్రి వ్యవహరిస్తున్నాడంటూ ఆరోపణలు
- నిజాయితీని నిరూపించుకోవాలని ప్రతిపక్షాల డిమాండ్.

**చెన్నూర్ నవంబర్ 12(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో చెరువు కబ్జా కేసు చుట్టూ రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రజల సమస్యలపై ఎప్పుడూ న్యాయబద్ధంగా వ్యవహరిస్తామనే మాటలు పలికిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఇప్పుడు అదే నియోజకవర్గంలో జరిగిన చెరువు కబ్జా వ్యవహారంపై విమర్శల తుపానులో చిక్కుకున్నారు.

**అధికారులే ధృవీకరించిన చెరువు ఆక్రమణ.**

స్థానిక అధికారుల రికార్డుల ప్రకారం, చెన్నూర్ మండలంలోని అనుములకుంట చెరువు శిఖంలో మంత్రి అత్యంత సన్నిహితుడు గొడిశెల బాపన్న తన కుమారుడి పేరుతో పత్తిమిల్లు నిర్మాణం చేపట్టినట్లు తేలింది. చెరువు శిఖంపై నిర్మాణం నిబంధనలకు విరుద్ధమని నివేదికలు చెప్పినా, అదే ప్రదేశంలో మంత్రి స్వయంగా పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం ప్రజల్లో అసహనాన్ని రేపుతోంది.

**చెరువులను కాపాడతామన్న మాటలు ఎక్కడ?.**

ఒకవైపు చెరువులను రక్షిస్తానని చెప్పే మంత్రి, మరోవైపు చెరువు శిఖంలో ఏర్పాటైన పత్తిమిల్లుకు ఆశీస్సులు ఇవ్వడమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇది ప్రజా నమ్మకానికి ద్రోహమని, న్యాయం పేరుతో మోసం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



**గత ఘటనలు గుర్తుచేసుకుంటూ విమర్శల వెల్లువ.**

గతంలో జరిగిన శనిగగుంట మత్తడి పేల్చివేత ఘటనలో నిర్దోషులను జైల్లో పెట్టి, అసలైన నిందితులను వదిలినట్లు వచ్చిన ఆరోపణలు ఇప్పటికీ ప్రజల మదిలో ఉన్నాయి. అదే మంత్రి ఇప్పుడు చెరువు కబ్జా చేసిన వారిని కాపాడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు.

**ఆక్రమణపై చర్యలు తీసుకొని మంత్రి నిజాయితీని చాటుకుంటారా**

అక్రమార్కులకు మంత్రి కవచమయ్యారని, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శకులు మండి పడుతున్నారు. చెరువు ఆక్రమణపై తక్షణ చర్యలు తీసుకొని, అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తేనే మంత్రి తన నిజాయితీని చాటుకోగలరని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే చెన్నూర్‌లో చెరువులపై జరుగుతున్న ఈ రాజకీయ తుఫాన్ ఇప్పుడు మంత్రికి తలనొప్పిగా మారనుంది. ప్రజల మనసుల్లో నమ్మకం నిలుపుకోవాలంటే అక్రమాలపై కఠిన నిర్ణయం తప్ప వేరే మార్గం లేదని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఉక్కు మనిషి స్ఫూర్తితో ఐక్యతకు పునరంకితం



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఐక్య త మార్చ్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 12, (ప్రజా జ్యోతి):** దేశ ఐక్యత, ఏకతా, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభ భా య్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ఆదిలాబాద్ ప ట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజ న, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వ ర్యంలోని "మై భారత్" సంస్థ సమన్వయంతో ఉదయం ఇం దిరా ప్రియదర్శిని స్టేడియం నుండి రెవెన్యూ గార్డెన్స్ వరకు "ఐక్యత మార్చ్" పాదయాత్రగా నిర్వహించారు. ఈ పాదయా త్రలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయ ల శంకర్, అదనపు కలెక్టర్ శ్యా మల దేవి, అధికారులు, విద్యా ర్థులు, యువజన సంఘాల ప్ర తినిధులు పెద్ద సంఖ్యలోపాల్గొ న్నారు. 'వందేమాతరం, జైహిం ద్' నినాదాలతో నగరమంతా మార్మోగింది. దేశ ఐక్యతకు అం కితాభావంతో యువత, విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మహనీ యుడు సర్దార్ వల్లభాయ్ పటే ల్ సేవలను స్మరించారు. అనం తరం రెవెన్యూ గార్డెన్స్‌లో నిర్వ హించిన సమావేశాన్ని పార్ల మెంట్ సభ్యుడు గోడం నగేష్ జ్యోతి వెలిగించి ప్రారంభించా రు. అనంతరం వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమం ప్రా రంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడు తూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక అని ఆయన చూపిన మార్గంలో న డుస్తూ యువత దేశాభివృద్ధి లో తమ వంతు పాత్ర పో షించాలన్నారు. పటేల్ కల దేశం ఐక్యంగా, శక్తివంతంగా ఉండ టం, దాన్ని నెరవేర్చడం మన అందరి బాధ్యత అన్నారు. ఎ మ్మెల్యే పాయల శంకర్ మా ట్లాడుతూ, దేశ సమైక్యత వె ను క పటేల్ లాంటి మహనీ యుల త్యాగాలు ఉన్నాయి. యువత ఆయన స్ఫూర్తిని ఆ చరణలో పెట్టి దేశ సేవలో ముందుండాలన్నారు.అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లా డుతూ, సర్దార్ పటేల్ దేశ ఏక తకు, సామాజిక సమగ్రతకు చేసిన కృషి అపూర్వం అన్నా రు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలు స్తాయని అన్నారు.అనంతరం ప్రజాప్రతినిధులను, అధికారు లను శాలువా, జ్ఞాపకలతో స త్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల దేశభక్తి నృత్యాలు అందర్నీ అలరించాయి. అధికా రులు, ప్రజాప్రతినిధులు ఏర్పా టుచేసిన యూనిటీ మార్చ్ సె ల్ఫీ పాయింట్ దగ్గర ఫోటోలు దిగారు. సంతకాలు చేశారు. కార్యక్రమ సమన్వయకర్తగా జిల్లా ఇన్‌ఛార్జి యువజన అధి కారి శైలి బెల్లాల్, డీ.పి.ఆర్.ఓ విష్ణు వర్ధన్, డి.వై.యస్.ఓ జక్కుల శ్రీనివాస్ సమన్వయం వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ వి ద్యా సంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, యువజన సం ఘాల ప్రతినిధులు, పట్టణ ప్ర జలు పాల్గొన్నారు.



ఎస్. శ్రీవాణి న్యాయస్థానంలో తీర్పు ఇచ్చారు. ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నంబర్ 118/2017, స్పెషల్ సెషన్ కేసు నంబర్ 122/2022లో నిందితులైన ఇద్దరికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి రూ.5,000/- చొప్పున జరిమానా విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి.ఈ కేసు 2017 సంవత్సరంలో ఖానాపూర్ పోలీస్ స్టేషన్పరిధిలో 376(%ఙ), 366 r/w 34 IPC సెక్షన్ల కింద నమోదు చేయబడింది. నిందితులు. దండుగుల ధర్మపురి %ూ/శీ% నర్సయ్య, వయస్సు 20 సంవత్సరాలు, కులం. వడ్డెర, వృత్తి.వ్యవసాయం, నివాసం. పాత ఎల్లాపూర్ (వి), ఖానాపూర్ మండలం. కుంచెపు గంగాధర్ S/o గంగారం, వయస్సు 20 సంవత్సరాలు, కులం. వడ్డెర, వృత్తి. కూలీ, నివాసం.పాత ఎల్లాపూర్ (వి), ఖానాపూర్ మండలం. తీర్పు. పైన తెలిపిన ఇద్దరు నిందితులకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి రూ.5,000/- జరిమానా, మొత్తం రూ.10,000/- విధించినట్లు ఎస్. శ్రీవాణి ప్రిన్సిపల్ జిల్లా మరియు

# మైనార్టీ వెల్ఫేర్ లో ఉత్తమ ఉద్యోగిగా ఇజ్రార్ హైమద్ ఖాన్

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అవార్డు**




**ఖానాపూర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హై స్కూల్ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఉత్తమ ఉద్యోగిగా ఖానాపూర్ మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఇజార్ హైమద్ ఖాన్ అవార్డుకు ఎంపికయ్యారు ఈ మేరకు అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనార్టీ వెల్ఫేర్ డే పురస్కరించుకొని అవార్డును నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేసి సన్మానించారు ఈ కార్యక్రమం నిర్మల్ జిల్లాలోని మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ గర్ల్స్ కళాశాలలో జరిగింది ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మోహన్ సింగ్ ప్రిన్సిపాల్ రహత్ మైనార్టీ నాయకులు అజీమ్ బిన్ యయ్యా ఇలియాస్ హస్తిన్ తదితరులు పాల్గొన్నారు ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందడం పట్ల హిజ్రార్ హైమద్ ఖాన్ ను ఖానాపూర్ పాఠశాల సిబ్బందితోపాటు పట్టణవాసులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు

# మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డ ఇద్దరికీ 20 ఏళ్ల జైలు శిక్ష 5వేల జరిమానా

- నిర్మల్ జిల్లా న్యాయస్థాన అధికారి శ్రీవాణి వెల్లడి

**ఖానాపూర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని పాతఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఒక మహిళపై లైంగికదాడికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులకు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి 5వేల జరిమాన విధిస్తూ నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ సేషన్ జడ్జి శ్రీవాణి ఒక ప్రకటనలో వెల్లడించారు 2017లో స్నేహితుడి భార్యను అపహరించి లైంగిక దాడి చేశారన్న ఆరోపణలతో ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో కేస్ నమోదు అయింది అప్పటినుండి దర్యాప్తు చేస్తూ దోషులను శిక్షించేందుకు ఆధారాలను సేకరించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్ రావు సరైన సాక్షాదారాలు బుధవారం కోర్టులో వెల్లడించడంతో సదర్ ఇద్దరు నేరస్తులకు శిక్ష పడిందని కోర్టుకు సంబంధించిన పోలీసులు లైసెన్ ఆఫీసర్ డల్లు సింగ్ తెలిపారు

# రోడ్డు సౌకర్యం కోసం రోడ్డెక్కిన గిరిజనం



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 12, (ప్రజా జ్యోతి):** రోడ్డు సౌకర్యం లేని మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌ కర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ పలు గ్రామాల గిరిజనులు రోడ్డు ఎక్కారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని భాది గ్రామంతో పాటు బెల్లూరి, జామిని గిరిజన గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ భాది గ్రామం నుండి మూడు గ్రామాల ప్రజలు పాదయాత్ర చేస్తూ సిర్సన్న అంతరాష్ట్ర రహదారి 353 బి పైన ధర్నా చేపట్టారు. గత ప్రభుత్వం కూడా ఆనాడు సిర్సన్న నుండి భాది వయా జామిని వరకు దాదాపుగా 10 కిలోమీటర్ల మేరకు బీటి రోడ్డు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి వదిలేశారని అన్నారు.గతంలో సిర్సన్న నుండి భాది గ్రామం వరకు వేసిన 3 కిలోమీటర్ల బీటి రోడ్డు ఇప్పుడు పూర్తిగా అధ్వాన్నంగా మారింది.దింతో పాటు భాది నుండి జామిని వరకు సుమారుగా 6 కిలోమీటర్ల వరకు అసలు రోడ్డు సౌకర్యం లేదు. జామిని తో పాటు చుట్టూ పక్కల గ్రామాల రైతులందరికి బ్యాంక్ పని కోసం రావాలంటే ఖచ్చితంగా సిర్సన్న గ్రామానికి రావాల్సివుంటుంది. దింతో చుట్టుపక్కల గ్రామస్థులందరు బుధవారం భాది నుండి సిర్సన్న వరకు పాదయాత్రగా వచ్చి అంతరాష్ట్ర రహదారి పైన ధర్నా చెపట్టారు.దింతో రహదారి పైన వాహనాలు నిలిచి పోయాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రఘునాథ్ రావ్ సంఘటన స్థలానికి చేరుకొని వినతి పత్రం తీసుకున్నారు. రోడ్డు విషయం గురించి జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ పిఓ దృష్టి కి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలనుండి గిరిజన గ్రామాలకు రోడ్డు సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఓటు వేసే సమయంలో మాట్లాడే ప్రజా ప్రతినిధులు ఇప్పుడు అసలు మాట్లాడతలేరని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యవసర వైద్య సదుపాయం కోసం రోడ్డు సరిగా లేకపోవడంతో అంబులెన్సు రావడం లేదన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ స్పందించి గిరిజన గ్రామాలకు రోడ్డు సౌ కర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.లేనియెడల రాబోయే రోజుల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# పెండ్లింటి ఆడబిడ్డలకు మేన మామ కేసీఆర్

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 12, (ప్రజా జ్యోతి):** ప్రతీ పేద కుటుంబంలో పెండ్లింటి ఆడ బిడ్డల కేసీఆర్ మేన మామగా నిలిచారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పష్టం చేశారు. బుధవారంనేరడిగొండ మండల కేంద్రంలో స్థానిక రైతు వేదికలో మండలానికి చెందిన వివిధ గ్రామాల లబ్ధిదారులకు 52 కళ్యాణ లక్ష్మి ఆర్థిక సహాయం చెక్కులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ముందు చూపు వల్లే ప్రవేశ పెట్టిన పథకం ఈ కళ్యాణ లక్ష్మి పథకం ప్రతి పేదింటి ఆడ బిడ్డలకు గొప్ప వరం అని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి పేద పెండ్లింటి ఆడబిడ్డలకు ఈ పథకం ద్వారా ఒక్క లక్ష పద హారు రూపాయలు సాయం అందించడం అంటే చాలా గొప్ప వరం అని అన్నారు. ఈ ప్రభుత్వం



ఆడబిడ్డకు ఇస్తా అన్న తులం బంగారం హామీ ఇచ్చి ముంచి ప్రజలకు అబద్దాలతో అధికారంలో వచ్చిన ఈ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నాగోబ ఆలయ మాజీ చేర్మెన్ మెస్రం నాగు పెద్దకర్మలో పాల్గొన్న మాజీ ఎంపీ





**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 12, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం లోని కేస్లాపూర్ గ్రామంలో నాగోబా ఆలయం మాజీ చేర్మెన్ దివంగత మెస్రం నాగు పెద్ద కర్మ బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సోయం వెంట రాజ్‌గోండ్ సేవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సేడ్మకి ఆనంద్ రావు తదితరులు ఉన్నారు.



# మహాలక్ష్మి ఆలయంలో వార్షికోత్సవం

**ఖానాపూర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ లోని తిమ్మాపూర్ మహాలక్ష్మి దేవాలయాన్ని గత మూడు సంవత్సరాల క్రితం కూడా నిర్మించిన సందర్భంగా ఈనెల 27న ఏకాహ్నిక ఒకరోజు వార్షికోత్సవం సంప్రదాయంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది వార్షికోత్సవ ఉత్సవానికి ఖానాపూర్ తిమ్మాపూర్ వీడియోస్కు చెందిన పెద్దలతో పాటు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు బక్క శెట్టి లక్ష్మణ్ కారింగుల రాములు గోపాల కిషన్ గాండ్ల నరసయ్య కరిపే శ్రీనివాస్ ద్యావతి రాజేశ్వర్ గుగ్గిల రాజేందర్ గౌడ్ శంకర్ రాజన్న గోడ పురం సందీప్ దుర్గి అజయ్ పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావల శ్రీనివాస్ తదితరులు కోరారు శుక్రవారం నూతన ఆలయ కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకొనునట్లు ఈ సందర్భంగా తెలిపారు

# అంగరంగ వైభవంగా ప్రారంభ మైన జోనల్ స్థాయి గిరిజన క్రీడా ఉత్సవాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఎంపీ గోడం నగేష్**






**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 12, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ లో బుధవారం జోనల్ స్థాయి గిరి జన క్రీడలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నిర్మల్, బోథ్, ఆదిలాబాద్, ఉట్నూర్ డివిజన్ ల నుంచి వచ్చిన గిరిజన ఆశ్రమ పాఠశాల బాలబాలికలకు బెస్ట్ ఆఫ్ లక్ తెలిపిన ఖానాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ , ఎంపి గోండు నగేష్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఐటిడిఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలు 2025 ఉట్నూర్ లోని కెబి కాంప్లెక్స్ లో ఈ పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలను సొంతం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి పట్టుదల తో ఏదైనా సాధించవచ్చని అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని విద్యార్థులు చదువుపైనా, ఆటల పైన శ్రద్ధ కనబరిచి అన్నింటి లోనూ ముందుండాలని, క్రీడల్లో రాణించే వారికి ఎక్కువగా తెలివితేటలు ఉంటాయని తెలిపారు.

# గిరిజన విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలి

**ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గొడం నగేష్**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 12, (ప్రజా జ్యోతి):** గిరిజన విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గొడం నగేష్ అన్నారు. బు ధవారం ఉట్నూర్ మండల కేం ద్రంలోని కొమురం భీం క్రీడా ప్రాంగణంలో గిరిజన విద్యార్థు లకు నిర్వహించిన జోనల్ స్థా యి క్రీడా పోటీలను సమగ్ర గిరి జన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, ఖానాపూర్ నియోజకవర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రా రంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లా డుతూ జోనల్ స్థాయి క్రీడా పో టీలలో పాల్గొంటున్న క్రీడాకారు లు క్రమశిక్షణతో పోటీలలో పా ల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించా లని తెలిపారు. గెలుపు, ఓట ములను సమానంగా పంచు కోవాలని, చదువుతో పాటు క్రీ డారంగంలో రాణించి ఈ ప్రాం తానికి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని తెలిపారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చే స్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలల ను అభివృద్ధి చేసి సకల సదు పాయాలతో కూడిన నాణ్యమై న విద్య అందిస్తుందని, విద్యా ర్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని ఉన్నత స్థా నాలకు ఎదగాలని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లా సం, శారీరక ఆరోగ్యం లభిస్తా యని, స్నేహభావం పెంపొందు తుందని, నాయకత్వ లక్షణా లు అలవాడతాయని తెలిపా రు.సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువ రాజ్ మర్మాట్ మాట్లాడుతూ ఉట్నూర్ కేంద్రంలో నిర్వహిస్తు న్న క్రీడా పోటీలలో క్రీడాకారుల కు పూర్తి స్థాయిలో వసతి క ల్పించేందుకు చర్యలు తీసుకో వడం జరుగుతుందని, క్రీడా పో టీలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారుల సమన్వ యంతో చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడు తూ గిరిజన విద్యార్థులు మట్టి లో మాణిక్యాలు అని, క్రీడా నై పుణ్యంతో పాటు చదువులో ఎంతోమంది గిరిజన విద్యార్థు లు రాణిస్తున్నారని తెలిపారు. జోనల్ స్థాయిలో విద్యార్థులు రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలలో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో విద్య ను అభ్యసిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాణిస్తు న్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారు లు, ప్రజా ప్రతినిధులు తదిత రులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**లక్ష్మణ చాంద, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) :** మండలంలోని నర్సాపూర్ డబ్ల్యూ, తిరుపల్లి, పొట్ట పెల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ మాట్లాడుతు రైతులు దళారులను నమ్మక ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకే తమ వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, మాజీ సర్పంచులు గంగాధర్ గౌడ్, జీవన్ రెడ్డి, ఏపీఎం నారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి ఓస రాజు, కాంగ్రెస్ మండల మైనార్టీ నాయకులు అస్గర్, గ్రామ అధ్యక్షులు నర్సారెడ్డి, కన్నడ భూమన్న, బొజ్జరమణ, సీసీలు రేఖ, సరిత, శ్రీనివాస్, ఐకెపి నిర్వాహకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభ మైన జోనల్ స్థాయి గిరిజన క్రీడా ఉత్సవాలు





**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఎంపీ గోడం నగేష్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 12, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ లో బుధవారం జోనల్ స్థాయి గిరి జన క్రీడలు అంగరంగ వైభ వంగా ప్రారంభమయ్యాయి. నిర్మల్, బోథ్, ఆదిలాబాద్, ఉ ట్నూర్ డివిజన్ ల నుంచి వ చ్చిన గిరిజన ఆశ్రమ పాఠశాల బాలబాలికలకు బెస్ట్ ఆఫ్ లక్ తెలిపిన ఖానాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటే ల్ , ఎంపి గోండు నగేష్, ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఐటిడిఏ ఉట్నూర్ ఆ ధ్వర్యంలో జోనల్ స్థాయి గిరిజ న క్రీడోత్సవాలు 2025 ఉట్నూ ర్ లోని కెబి కాంప్లెక్స్ లో ఈ పోటీలు ఘనంగా ప్రారంభించా రు. ఈ సందర్భంగా ప్రజా ప్రతి నిధులు, అధికారులు ముం దుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆ టలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ని యోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ వి ద్యతో పాటు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో వి జయాలను సొంతం చేసుకో వాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి పట్టుదల తో ఏదైనా సాధించవచ్చని ఆ న్నారు. గిరిజన ఆశ్రమ పాఠ శాలలో అన్ని మౌలిక వసతు లు కల్పించడం జరిగిందని వి ద్యార్థులు చదువుపైనా, ఆటల పైన శ్రద్ధ కనబరిచి అన్నింటి లోనూ ముందుండాలని, క్రీడ ల్లో రాణించే వారికి ఎక్కువగా తెలివితేటలు ఉంటాయని తెలిపారు.




# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా పై రైతుల అవగాహన ర్యాలీ

లక్ష్మణ చాంద, నవంబర్12 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున తహసిల్దార్ కార్యాలయం నుండి రైతు వేదిక వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో రైతులతో వ్యవసాయ అధికారులు మాట్లాడుతు ముఖ్యంగా నానో వ్యవసాయ భూమిలో రైతులు వేసే గుళికల యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ పరిమాణంలో తీసుకోవడం వలన ఉత్పత్తి మరియు ఆదాయాన్ని పెంచు తుందన్నారు. అలాగే నేల గాలి మరియు నీటి కాలుష్యాన్ని తగ్గించి కీటకాలు, తెగుళ్ల నుండి రక్షిస్తుందని నిలువ మరియు రవాణా చేయడం సులభమని రైతులకు సూచించారు.నానో యూరియా వలన భూ కాలుష్యం అధిక మవుతున్న వేల పరిశోధకుల సూచనల మేరకు నానో యూరియా ను రైతులు వాడి నట్లయితే దాని లాభాల గురించి రైతులకు గ్రామస్తులకు నాయకులకు వ్యవసాయ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా నానో యూరియా వాడిన నాగరాజు, మేకల ప్రవీణ్, సురేష్, మహిపాల్ ఆయా గ్రామాల రైతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎస్సిఎస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, ఆత్మ చైర్మన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, వ్యవసాయ సంచాలకులు విద్యాసాగర్, వ్యవసాయ అధికారి వసంత్ రావు, విస్తీర్ణ అధికారులు పవిత్ర, మౌనిక, సుష్మిత, డిప్యూటీ తహసిల్దార్ బాబు సింగ్, మాజీ సర్పంచులు సురకంటి ముత్యంరెడ్డి, ప్రతాపరెడ్డి, జీవన్ రెడ్డి, కాంగ్రెస్ మండల కన్వీనర్ ఓడ్నాల రాజేశ్వర్, బిజెపి మండల కన్వీనర్ గాండ్ల చిన్నయ్య, ఆత్మ డైరెక్టర్లు, ఎరువుల డీలర్లు, ఐఎఫ్ఎఫ్ సి ఓ మేనేజర్ బాల వికాస్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.


# నేడే శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ త్రయాహానిక ప్రతిష్ఠ మహొత్సవావం



**సారంగాపూర్, నవంబర్ 12,ప్రజా జ్యోతి:** సారంగాపూర్ మండలంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన త్రయాహానిక మహొత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈ సందర్భంలో హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ జగద్గురు విధ్యారణ్యభారతి స్వామిజీ గురువారం మహొత్సవానికి విచ్చేసి ప్రతిష్ఠా కార్యక్రమాలలో పాల్గొంటారని శ్రీ గురుముల చంద్రశేఖర్ వర్మ (పంతులు) తెలిపారు. మండలంలోని గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ, “ఈ మహొత్సవం ఆధ్యాత్మికంగా ప్రతి భక్తునికి పవిత్ర అనుభూతిని కలిగిస్తుంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రతిష్ఠా వేడుకలు మంత్రోచ్చారణల నడుమ, వేద పండితుల ఆశీర్వాదాలతో జరుగుతాయాని తెలిపారు.

# ఇకపై పోలీసులు ఎవర్ని అరె స్టు చేసినా..లికిత పూర్వకం గా కారణం తెలపాల్సిందే

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 12, (ప్రజా జ్యోతి):** అరెస్టు అయిన నిందితుల రాజ్యాంగ హక్కులను పరిర క్షించే దిశగా దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలనాత్మక తీర్పును వెలువరించింది. ప్ర ధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధ ర్మాసనం ఎలాంటి నేరం కింద అరెస్టు చేసినా సరే, ఎలాంటి మినహాయింపులు లేకుండా అరెస్టుకు గల కారణాలను లిఖితపూర్వకంగా, నిందితు డికి అర్థమయ్యే భాషలోనే తెలియజేయాలని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని అధి కరణం 22(1) ప్రకారం.. అరె స్టు చేసిన వ్యక్తికి అరెస్టు కార ణాలు సాధ్యమైనంత త్వరగా తెలియజేయాలనే అంశాన్ని ఈ తీర్పు బలంగా సమర్థించిం ది.జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ 52 పేజీల తీర్పులో.. "ఇది ఏ దో లాంఛనప్రాయంగా పాటిం చాల్సిన విధానం కాదు. ఇది పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు రా జ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథ మిక రక్షణ" అని స్పష్టం చేశా రు. ముఖ్యంగా తనను ఎందు కు అరెస్టు చేశారో, తనపై మో పిన నేరారోపణల స్వభావం ఏమిటో నిందితుడికి తెలియా ల్సిన అవసరం ఉందని ధర్మా సనం పేర్కొంది. ఈ జ్ఞానం మా త్రమే నిందితుడు న్యాయ స హాయం కోసం ప్రయత్నించడా నికి, తనపై వచ్చిన ఆరోపణల కు తగిన విధంగా ప్రతిస్పందిం చడానికి వీలు కల్పిస్తుంది.

### రిమాండ్‌కు 2 గంటల ముందు గడువు

సాధారణంగా అరెస్టు సమ యంలోనే లిఖితపూర్వక కా రణాలు ఇవ్వడం తప్పనిసరి. అయితే ప్రత్యేక పరిస్థితుల కారణంగా అరెస్టు సమయం లో కారణాలు తెలియజేయ డం సాధ్యం కాకపోతే.. వాటిని రిమాండ్ కోసం న్యాయమూర్తి ఎదుట నిందితుడిని హాజరు ప రచడానికి కనీసం రెండు గంట ల ముందుగానైనా లిఖిత పూ ర్వకంగా అందజేయాలని సు ప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ గడువును పాటించడంలో వి ఫలం అయితే.. ఆ అరెస్టును, నిందితుడి రిమాండ్‌ను చట్ట విరుద్ధ చర్యగా పరిగణించే అ వకాశం ఉంటుందని పేర్కొంది. ఈ తీర్పు ముంబయిలో 2024 లో జరిగిన బీఎండబ్ల్యూ హిట్ అండ్ రన్ కేసులో నిందితుడు మిహిర్ రాజేశ్ షా దాఖలు చే సిన అప్పీలుపై వెలువడింది. తన అరెస్టుకు గల కారణాల ను రాతపూర్వకంగా ఇవ్వలేద నే కారణంపై షా తన అరెస్టు చ ట్టబద్ధతను సవాలు చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ చారిత్ర క తీర్పు అమలు కోసం, దీని ప్రతులను అన్ని హైకోర్టుల రిజి స్ట్రార్ జనరళ్లకు, అన్ని రాష్ట్రా లు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శు లకు పంపించాలని సుప్రీం కో ర్టు రిజిస్ట్రీని ధర్మాసనం ఆదేశిం చింది.

# ప్రతి రూపాయి ప్రజా ప్రయోజ నానికి వినియోగించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10 (ప్రజా జ్యోతి)::** స్థానిక సంస్థల ఆర్థికస్థితి బలో పేతం కావడం ద్వారానే గ్రామీ ణాభివృద్ధి వేగవంత మ వు తుందని రాష్ట్ర ఫైనాన్స్ క మి షన్ చైర్మన్ సిరిసిల్ల రాజ య్య అన్నారు. కలెక్టరేట్ సమా వేశ మందిరంలో బుధవారం కమి షన్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో కమిషన్ సభ్యుడు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం అత్యవసరమని తెలిపారు. నిధుల వినియోగం పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని, పంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రజల ప్రాథమిక అవసరాలపై దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర నిధుల ద్వారా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలన్నారు. ప్రజాస్వామ్యం ఫలాలు సామాన్య ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# రైతు సమస్యల పై ధర్నా పేరుతో నాటకాలు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** మూడు సార్లు కేంద్రంలో అధి కారం లో ఉన్న బీజేపీ నాయ కులు రైతుల సమస్యలను పరి ష్కరించాల్సింది పోయి ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉం దని కాంగ్రెస్ నాయకులు డీసీ సీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అ న్నారు. మంగళవారం ఆయన ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యా ల యంలో మీడియా తో మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిచేయలేదని, ధర్నా చేసిన బీజేపీ నాయకు లు ఎన్నికల ముందు ప్రజలకి చ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే తను గెలిస్తే తేమ తో సంబంధం లేకుండా పత్తిని కొనిపిస్తానని, రైతుల కి చ్చిన మాట ఏమైందని ప్రశ్నిం చారు. కేంద్రంలో అధికారంలో కొస్తే నల్లధనం బయటకు తె స్తామని, జన్ ధన్ ఖాతాల్లో ధన్ ధన్ మని డబ్బులు పడ తాయన్న హామీ ఏమైందని వి మర్శించారు. ఇంటికో ఉద్యోగం ఎక్కడ అని ప్రశ్నించారు. కేం ద్రంలో అధికారంలో ఉన్నది త మ పార్టీనే కాదా మరి ఇక్కడి ఎంపీ ఎమ్మెల్యేలు సీసీఐ తో మాట్లాడి ఎందుకు రైతుల స మస్యలు పరి ష్కరించడం లే దని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ తెచ్చి రైతులను ఇబ్బం దులకు గురి చేస్తున్నారని, యాప్ పై రైతులకు కనీస అవ గాహన లేదన్నారు. లక్ష్మీ పూర్ లో స్లాట్ బుక్ కాక ఇంటివద్ద పెట్టుకున్న దాదాపు 60 క్వింటా




ళ్ల పత్తి ప్రమాద వశాత్తు కాలి బూడిదైందన్నారు.తేమ శాతం తో పంట అమ్ముకోలేక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎమ్మె ల్యే, ఎంపీ ఏం చేస్తున్నారని ప్ర శ్నించారు. మిమ్మల్ని గెలిపించి న పాపానికి పాపం రైతులు క ష్టాలు పడుతున్నారన్నారు. ఎంపీ ఢిల్లీలో కూర్చుని మం త్రులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాల న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇ చ్చిన హామీలన్నీ అమలు చేసు కుంటూ వస్తుందన్నారు. దీంతో జో గు రామన్న, పాయల్ శంకర్ ఒక్కటే అన్నది రుజువవుతం దన్నారు. జూబ్లిహిల్స్ ఫలితా లతో బీఆర్ఎస్ బీజేపీ ల బ లమెంతో తేలిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా 20 ఏళ్ల వరకు ఢోకా లేదని ధీమా వ్యక్తం చేసారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయ కులు మునిగెల నర్సింగ్, లోక ప్రవీణ్ రెడ్డి , శ్రీలేఖ, మొయిన్ అహ్మద్, సిరాజ్, తౌసీఖ్ అ హ్మద్, ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12,ప్రజా జ్యోతి:** నిర్మల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిభాపూలె గురుకుల పాఠశాల (బాలుర) లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు చెందిన శ్రీధర్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించరు.ఈ సందర్భంగా గారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ జ్ఞానం అనేది విద్యార్థుల యొక్క తెలివికి పదును పెట్టి వారిని సమాజంలో ఉన్నత స్థానం లో నిలబెడుతుందని ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ %డ ణజూ% కోడె జీవన్ కుమార్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బట్టు విజయ్ కుమార్, ఖానాపూర్ ప్రిన్సిపాల్ సంతోష్ తో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** విద్య, ఉద్యోగ, సంక్షేమ పథ కాల కోసం అవసరమైన మీ సే వ ధ్రువపత్రాలు (నివాసం, ఆ దాయం, ఈ డబ్లుఎస్, ఈబిసి, ఓబిసి, కుటుంబ సభ్యుల ధ్రు వపత్రం, జననం/మరణం లేట్ రిజిస్ట్రేషన్ మొదలైనవి) పొంద డానికి ఇకపై నోటరైజ్డ్ అఫిడ విట్ అవసరం లేదని జిల్లా కలె క్టర్ రాజర్షి షా బుధవారం ఒక ప్రకటనలో తెలి పాత హసీల్దా ర్ కార్యాలయాల్లో నోటరైజ్డ్ అఫిడవిట్ అడగడం వలన పేద ప్రజలకు అదనపు ధన వ్యయం, సమయ నష్టం జరు గుతున్నదని జిల్లా యం త్రాం గం దృష్టికి రావడంతో, ఇకపై అలాంటి అఫిడవిట్‌లు లేదా గజిటెడ్ ఆఫీసర్ ధృవీకరణ సమర్పించాల్సిన అవసరం లేకుండా మినహాయింపు ఇచ్చినట్లు చెప్పారు. ఇవి లేని పక్షంలో సెల్ఫ్ అఫిడవిట్ జతపరిచినచో తహసీల్దార్‌లు సర్టిఫికేట్‌లను త్వరితగతిన ధృవీకరించి జారీ చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. అయితే, ఈ సడలింపును దుర్వినియోగం చేసి తప్పుడు పత్రాలు సమర్పించే వారిపై సంబంధిత సర్టిఫికేట్ రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై వివరాల కోసం %వ%– డిస్ట్రిక్ట్ మేనేజర్ బి. రవి (ఫోన్: 9989201470)ని సంప్రదించాలని సూచించారు. అయితే ఈ మినహాయింపు కుల ధ్రువీకరణ పత్రాలకు వర్తించదని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

